పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# మంచి సమరయుడు



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: M. Maillot; Lazarus

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen; Sarah S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2014 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


"సద్భోదకుడా, నిత్య
జీవమును స్వతంత్రించుకొనుటకు
నేనేమి చేయాలి?" అని ఒక
ధర్మశాస్త్రోపదేశకుడు యేసును
మాటలలో పట్టుకొనుటకు
అడిగాడు.
అందుకు యేసు అతనితో
"దేవుని ధర్మశాస్త్రములో ఏం
వ్రాయబడింది? అని ప్రశ్నించాడు"



"నీ దేవుడైన
ప్రభువును నీ పూర్ణ హృదయముతో
ప్రేమింపవలెననియు మరియు నిన్నువలే
నీ పొరుగువానిని ప్రేమింపవలెను" అని
వ్రాయబడియున్నదని
అతడు యేసుతో
చెప్పాడు.

తాను నీతిమంతుడైనట్లు
కనబరచుకొనగోరి, "నా
పొరుగువాడెవడని" యేసును అడిగాడు.

అతనికి సమాధానమిచ్చుటకు యెరూషలేము నుండి యెరికోకు ప్రయాణము చేయుచున్న మనుష్యుని గూర్చిన కథను చెప్పాడు.
అతడు ప్రయాణము చేయుచు
దొంగల చేతికి చిక్కాడు.



వారు అతని సమస్తాన్ని బట్టలను సహా
దోచుకొన్నారు.



వారు అతనిని తీవ్రంగా గాయపరచి
కొనప్రాణముతో విడిచిపెట్టిపోయారు.




అప్పుడు ఆమార్గములో ఒక యాజకుడు వచ్చాడు.
అతను గాయపడి కొన ఊపిరితో ఉన్న వ్యక్తికి
సహాయం చేస్తాడేమో.

కాని అతడు సహాయము చేయలేదు. రక్తములో
కొట్టుమిట్టాడుతున్న మనుష్యుని చూచి
అతడు ప్రక్కగా పోయాడు.



అలాగుననే లేవీయుడొకడు ఆ ప్రక్కగా వచ్చాడు. ఈ లేవీయుని పని యాజకునికి దేవాలయములో సహాయము చేయడం.



గాయపడిన మనుష్యుని చూచి సహాయము చెయ్యకుండానే తనదారిన వెళ్ళిపోయాడు.



చివరగా ఒక సమరయుడు ఆ మార్గమున వచ్చాడు. ఈ సమరయులను యూదులు ద్వేషించేవారు.



వారు యేసు మాటలు వింటున్నప్పటికి, ఆయన వారికి చెబుతున్న కథలో ప్రధానమైన వ్యక్తి సమరయుడే అని తెలుసుకోలేకపోయారు.
ఈ సమరయుడు అతను పడియున్నచోటుకి వచ్చి అతనికి సహాయము చేశాడు.



అతని దగ్గరకు పోయి మందురాసి
గాయములను కట్టి తన గాడిదపై
తీసుకువెళ్ళాడు.



ఒక పూటకూళ్లవాని యింటికి తీసికొనిపోయి
అతనిని పరామర్శించాడు.



ఉదయమైనప్పుడు అతడు ఆ పూటకూళ్లవానికి డబ్బులను యిచ్చి అతడు బాగుపడువరకు జాగ్రత్తగా చూచుకొనమని చెప్పాడు.



ఈ కథను చెప్పడం ముగించాక యేసువారిని "దొంగల చేతిలో చిక్కినవానికి ఈ ముగ్గురిలో ఎవడు పొరుగువాడు" అని అడిగాడు.





ఆ ధర్మశాస్త్రోపదేశకుడు
యేసుతో– "అతనిమీద జాలి
పడినవాడే అని జవాబిచ్చాడు."

నీవు కూడా వెళ్లి ఆలాగు చేయమని యేసు
చెప్పాడు. అవసరములో ఉన్న వారందరు మన
పొరుగువారే. వారి అవసరతలలో
సహాయము చేయుట ద్వారా
మనము వారికి మన ప్రేమను
చూపగలము. అది
దేవునికి యిష్టమైనది.



మంచి సమరయుడు

ఈ కథను మనము బైబిలులో

లూకా 10వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్ధన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.